

పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి, జరిమానాలను విధించాలని కమిషనర్ వై.ఓ నందన్ సిబ్బందిని ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా గాంధీ బొమ్మ, ట్రంకు రోడ్డు, సిరి థియేటర్ లైన్, రంగనాయకులపేట ఘాట్, కుక్కలగుంట వెహికల్ షెడ్, పడారుపల్లి నగర్ వాటర్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటికి వచ్చే చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని బహిరంగ ప్రదేశాలలో వేయరాదని ప్రజలకు సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం, రెవెన్యూ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్

టిడిపిలో 'కోవర్టు'ల గుబులు..!

- సిఎం హెచ్చరికలతో తమ్ముళ్లు ఆనందం
- వైసిపి నేతలు తలదాచుకుంటున్నారా..?
- అధికార పార్టీ నిఘానేత్రం

రాజకీయ నాయకులు విలువ... విశ్వసనీయత... విధేయత...రోజు రోజుకు తగ్గిపోతోంది.. ఏపార్టీ అధికారంలో ఉంటే, ఆపార్టీ పంచన చేరడం సర్వసాధారణమైపోయింది... నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఇటీవల కాలంలో ఈ తరహా రాజకీయ నేతలు ఎక్కువయ్యారు... 2024 వరకు బలమైన పార్టీగా ఉన్న వైసిపి ఇప్పుడు బలహీనపడినట్లు కనిపిస్తోంది...ఇటీవల టిడిపిలోకి కొందరు నాయకులు రావడం, వారితోపాటు అనుచరులు రావడంతో టిడిపి బలమైన పార్టీగా కనిపిస్తోంది. ఉమ్మడి జిల్లాలో పది స్థానాలు సొంతం చేసుకొని టిడిపి రికార్డు సృష్టించింది. ఇప్పుడు టిడిపిలో సీనియర్ నాయకులకన్నా, వలస వచ్చిన నేతలకే ప్రాధాన్యత పెరిగింది...ఆపార్టీ సీనియర్ నాయకుల్లో కొంత సహనంగా ఉన్న విషయం తెలిసింది. ఇటీవల మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుండబద్దలు కొట్టారు. టిడిపిలో వైసిపి కోవర్టులు ఉన్నారని, వారిని గుర్తించాలని, జాగ్రత్తగా ఉండాలంటూ నాయకులను హెచ్చరించారు. దీంతో ఒక్కసారిగా జిల్లా రాజకీయాల్లో కోవర్టుల కలకలం కనిపిస్తోంది. ఎవరు అసలు...ఎవరు నకిలీ తెలుసుకునే పరిస్థితులు కనిపించడం లేదు....

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

అధికార తెలుగుదేశం పార్టీకి కోవర్టుల భయం వెంటాడుతోంది.. ప్రస్తుతం పార్టీలోని నాయకులు ఎవరు అసలు, నకిలీ అనే చర్చసాగుతోంది. సీనియర్ పార్టీ నేతలకన్నా ఇటీవల టిడిపిలోకి వచ్చిన నేతలే ఎక్కువ హడావుడి చేస్తున్నారు. పార్టీ పట్ల వీరికి ఉన్న విధేయత ఎంత అనే అనుమానాలు ఎప్పటి నుంచో పార్టీలో చర్చసాగుతోంది. ఇటీవల వచ్చిన ఎంఎల్ఏలు పార్టీ పట్ల విధేయత ప్రదర్శిస్తున్నారు. వారితోపాటు వచ్చిన మండల, గ్రామ స్థాయి నేతల ప్రవర్తనపైన టిడిపిలోని నేతలకు అనుమానాలున్నాయి. ఇటీవల కడపలో జరిగిన మహానాడులో సిఎం చంద్రబాబునాయుడు కీలకమైన వ్యాఖ్యలు చేశారు. ఆయన వద్ద ఇంటలిజెన్స్, ఇతర నిఘా విభాగాల సమాచారం మేరకే ఆయన అలా అన్నారని ఆపార్టీ నేతలంటున్నారు. ఈ విషయంలో ఆపార్టీ సీనియర్ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేతలతోపాటు, నిఘా వర్గాలు కొందరి నాయకులు ప్రవర్తనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. సీనియర్ టిడిపి నాయకులకన్నా ఆయా నియోజకవర్గాల్లో వలస వచ్చిన నేతలు హడావుడి అంతా ఇంతా లేదు. పార్టీలో చివరి వరకు ఉంటారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. వలస వచ్చిన నేతల ప్రవర్తన కారణంగా పార్టీకి చెడ్డపేరు వస్తుందనే ఆపార్టీ నాయకులంటున్నారు. ఇదే విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. మైనింగ్, సిలికా, ఇసుక, గ్రావెల్,తోపాటు అన్ని విషయాల్లో వలస నాయకుల పెత్తనం ఎక్కువగా కనిపిస్తోంది. ఇది పార్టీకి నష్టం చేస్తుందని ఆపార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. విషయం తెలిసిన అధిష్టానం మౌ నంగా ఉండటం, చెప్పినా వినే పరిస్థితులు కనిపించడం లేదనే వాదనలు ఉన్నాయి. కోవూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో వలస నేతల పెత్తనం ఎక్కువ కనిపిస్తోందని, ఇది పార్టీకి నష్టం చేకూర్చేలా ఉందని ఆపార్టీ సీనియర్ నేతలంటున్నారు. సిఎం దృష్టిలో ఈ విషయం ఉండటంతో వ్యూహాత్మకంగా అడుగు లేస్తున్నారు..

ద్వితీయ శ్రేణి నాయకులపైనే అనుమానం..!

జిల్లాలో టిడిపి ప్రస్తుతం బలంగా కనిపిస్తోంది. ఇటీవల ఎన్నికల్లో ముఖ్యమైన నేతలు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్రెడ్డి వైసిపిని వీడి టిడిపిలో చేరారు. రాష్ట్రంలో తొలిసారి టిడిపిలో చేరి బలమిచ్చిన నాయకులు వీరే. ఆత్మకూరు ఎంఎల్ఏ రామనారాయణరెడ్డి తొలి నుంచి టిడిపిలోనే ఉన్నారు. రామరావు మంత్రి వర్గంలో మంత్రిగా పనిచేశారు. ఎక్కడ ఉన్నా ఆపార్టీకి విధేయులుగా పనిచేస్తారనే పేరుంది. గత ఎన్నికల్లో టిడిపిలో చేరారు. ఆత్మకూరులో పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చారు. పార్టీ తరపున గట్టిన నిలబడి పనిచేస్తున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి రాజకీయాల్లోకి వచ్చిన తొలిరోజుల్లో టిడిపిలోనే చేరాలని నిర్ణయం తీసుకున్నారు. మూడుసార్లు పార్టీలో ,చేయాల్సి ఉండగా వాయిదా పడింది. రాజ్యసభ ఆశించారు. చివరికి వైసిపిలో చేరి పనిచేశారు. టిడిపిలోకి వచ్చిన తరువాత వేమిరెడ్డి దంపతులు టిడిపిలో కీలకంగా మారారు. సీనియర్గా పనిచేస్తున్నారు. చంద్రబాబు, లోకేష్ వద్ద మంచి మార్కులు సంపాదించారు. వీరితోపాటు ఉన్న నాయకుల మీదే టిడిపి నాయకత్వానికి అనుమా నాలు కలుగుతున్నాయి. ఇక్కడ వచ్చి తలదాచుకుంటున్నారా ? వాస్తవంగా విధేయులా ? అనే అనుమానాలు ఆపార్టీలో ఉన్నాయి. కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి విద్యార్థి ఉద్యమం నుంచి రాజకీయాల్లో ఉన్న కీలకనేత, తొలిత వైసిపికి రాజీనామా చేసి, టిడిపికి రాష్ట్ర స్థాయిలో ఉత్సహం, ఊపు ఇచ్చిన నాయకులు . ఏ విషయమైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడడం, నిజాయతీగా పనిచేస్తారనే పేరుంది. వైసిపిలో ఉన్నప్పుడు ఆయన ఆపార్టీ కోసం గట్టిగానే పనిచేశారు. టిడిపిలో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. పార్టీకి విధేయులుగా ఉన్నారు. ఇంతవరకు ఎలాంటి అనుమనాలు లేకపోయినా ఎంఎల్ఏ వెనుక వచ్చిన నాయకుల పట్ల ఆపార్టీ నాయకత్వానికి, అనుమానాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరి నుంచే పార్టీకి చెడ్డపేరు వస్తుందని ఆపార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయ పడుతున్నారు. అందుకే ద్వితీయ శ్రేణి నాయకుల వ్యవహారశైలిపై ఒక కన్నేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పుడిప్పుడు కాకపోయినా రానున్న రోజుల్లో రాజకీయ పరిస్థితులు మారితే వారి వల్ల పార్టీనష్టం జరుగుతుందని ఆధికాపార్టీలోని కొందరు నేతలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. రాజకీయాల్లో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. ఏం జరుగుతుందో చూడాలి

తాగునీరు వృథా

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులో రక్షిత నీటి పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు వృథాగా పోతోంది. గుడ్లూరు మెయిన్ బజార్లో స్థానిక ఉన్నత పాఠశాల ఎదురుగా నీటి సరఫరా పైపులకు రంధ్రాలు పడటంతో నీరు సైడ్ కాలువలోకి వెళ్లి వృథా పోతోంది. తాగునీరు వృథా కావడం వల్ల వినియో గదారులకు నీరు సక్రమంగా అందక అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని సూచించారు.

4న అదాలత్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో పెండింగ్లో ఉన్న పెన్షన్, జీపీఎఫ్ కేసులను సమీక్షించడానికి అకౌంటెంట్ జనరల్ ఆధ్వర్యంలో ఈనెల 4 వ తేదీన అదాలత్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్. శాంతిప్రియ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రం లో ఉదయం 10గంటలకు జిల్లా పరిధి లోని పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 5వ తేదీన వింజమూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్లాస్టిక్ వినియోగంతో అనర్థాలు

ప్రజాశక్తి -నెల్లూరు : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాలపై ముమ్మరంగా అవగాహన కల్పించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కె కార్తీక్ అధికారులకు సూచించారు. ఈనెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్లోని తిక్కనప్రాంగణంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అర్జీదారులకు అవగాహన కల్పించారు. డిఆర్ఓ ఉదయభాస్కర్రావు, డిఆర్డిఎ, డ్వామా, ఎపిఎంఐపి పీడీలు నాగరాజకుమారి, గంగాభవాని, శ్రీనివాసులు ఉన్నారు.

కోవిడ్ నివారణకు సూచనలు

ప్రజాశక్తి -నెల్లూరు : దేశంలో కోవిడ్ మహమ్మారి మరోసారి విస్తరిస్తున్న నేపథ్యంలో చిన్న పిల్లలపై ఈ వైరస్ ప్రభావం గురించి తల్లిదండ్రులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కోవిడ్ మహమ్మారి నుండి వారిని దూరంగా ఉంచుకునే అవకాశం ఉందని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ కీర్తి సూచించారు. కోవిడ్ మళ్లీ మళ్లీ విజంభిస్తున్న తరుణంలో పిల్లలకు కోవిడ్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స గురించి వివరించారు.

పాలస్తీనాపై దాడులు నిలిపివేయాలి

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

ప్రజాశక్తి-నెల్లూరు

అమెరికా అండతో ఇజ్రాయెల్ పాలస్తీనా పై చేస్తున్న దురాక్రమణ దాడులు తక్షణమే నిలిపివేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న పేర్కొన్నారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతుల చివరి రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ నుంచి అమెరికా అండతో ఇజ్రాయెల్ పాలస్తీనా పై చేస్తున్న దురాక్రమణ దాడులకు ఇప్పటికే 60 వేల మంది అమాయకులు చనిపోయారని, ఇందులో అత్యధిక భాగం పసి పిల్లలు, మహిళలు ఉండటం అత్యంత ఆందోళనకరమని ఇజ్రాయెల్ చర్యలను అందరూ ఖండించాలన్నారు. మానవత్వం లేకుండా దాడులకు తెగబడుతున్న ఇజ్రాయెల్ చర్యలను ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపు నిచ్చారు. రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా నగరంలో డివైఎఫ్ఐ భారీ ప్రదర్శన నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. నరసింహ, యంవి రమణ, నాయకులు జగదీశ్, మాదవ్, ఫయాజ్, ఓంకార్ పాల్గొన్నారు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ ప్రదర్శన చేపట్టిన డివైఎఫ్ఐ నాయకులు

గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఆరోగ్య పర్యవేక్షకులు ప్రతి గర్భిణీని గుర్తించి పూర్తి వివరాలు నమోదు చేసుకోవడంతోపాటు అన్ని రకాల పరీక్షలు విధిగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత పేర్కొన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని డిఎంఅండ్హెచ్ఓ ఛాంబర్లో 'మాత శిశు మరణాల సబ్ కమిటీ సమీక్ష నిర్వహిం చారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత అధ్యక్షత వహించారుఆమె ఏప్రిల్, మే నెలల్లో సంభవించిన రెండు మాతృమరణాలు, ఆరు శిశు మరణాలకు గల కారణాలు, సిబ్బంది లోపాలు గురించి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హై రిస్క్ గర్భిణీ స్త్రీల ను గుర్తించి సదరు గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆటంకము లేకుండా సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి లో సుఖ ప్రసవము జరిగే వరకు సంబంధిత ఆరోగ్య పర్యవేక్షకురాలిదే పూర్తి బాధ్యత అన్నారు. పుట్టిన పిల్లలకు తప్పనిసరిగా తల్లి పాలు ఇచ్చేలాగా, పుట్టిన పిల్లలందరికి "0" డోసులు 24 గంటలలో ఇవ్వాలని, ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలన్నారు. డి.సి.హెచెస్ డాక్టర్ పరిమళ, డి.ఎల్. ఏ. టి. ఓ డాక్టరు షేక్ ఖాదర్ వలి, గైనిక్ ప్రొఫెసర్ డాక్టరు ఐ. ఇందిర తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న డిఎంహెచ్ఓ వి. సుజాత

రైతులకు సూచనలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :కెవికె కందుకూరు శాస్త్రవేత్త డాక్టర్ ఐ.వెంకటేష్ , మండల వ్యవసా యాధికారి రవి కుమార్ అధ్యక్షతన గుడ్లూరు మండలం లోని దారకానిపాడు మరియు రాళ్లపాడు గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహిం చారు. వ్యవసాయాధికారి రవి కుమార్ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సిన వారు రైతు సేవ కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను రైతులకు తెలిపారు. వెంకటేష్ మాట్లాడు తూ నేలల్లో సేంద్రీయ కర్బనం పెరుగుదలకు పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పిల్లిపెసర వేసుకొని పూతకు ముందు నేలలో కలియదున్నాలని చెప్పారు. మట్టి పరీక్షల ఆధారంగా పోషకాల యాజమాన్యం చేపట్టాలని చెప్పారు.సీనియర్ సైంటిస్టు డాక్టర్ గంగాధర రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డాక్టర్ శ్రీరంగ పాడి పశువుల నిర్వహణకు ఉత్తమ యాజమాన్య పద్ధతులు వివరించారు. డాక్టర్ నిహారిక విలువ ఆధారిత పదార్థాల మీద మహిళలకు అనగాహన కల్పించారు. కృష్ణ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అనీల్ వర్మ , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బంగారు షాపుల్లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక మండపాల వీధి ప్రాంతంలోని బంగారు దుకాణాలల్లో కర్నాటక రాష్ట్రానికి చెందిన డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సోమవారం కర్నాటక రాష్ట్రానికి చెందిన అధికారులు మండపాల వీధికి చేరుకోవడంతో బంగారు షాపు యజమానులు తమ దుకాణాలను మూసి వేసి ఆ ప్రాంతం నుంచి మాయం అయ్యారు. ప్రతి నిత్యం బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేందుకు వచ్చిపోయే వారితో కిటకిటలాడుతుండే ఈ ప్రాంతం ఒక్కసారిగా నిర్మానుష్యంగా మారింది. అనంతరం చిల్డ్రన్స్ పార్కు సమీపంలోని డిఆర్ఐ కార్యాలయానికి నేషనల్ జ్యూయలరీ దుకాణ యజమాని భావిష్ జైనును అధికారులు తీసుకెళ్లి విచారించారు.

మృతుడు శరీర భాగాలు వెలికితీత

బోరు బావి చుట్టూ గుంత తీయించిన పోలీసులు

ప్రజాశక్తి - లింగసముద్రం

నిమ్మ తోటలో పనిచేసేందుకు వచ్చిన వ్యక్తి చేతిలో దారుణ హత్యకు గురైన నరసింహం శరీర భాగాలను పోలీసులు గుర్తించారు. మూడు రోజుల కిందట కనిపించకుండా పోయిన నరసింహంను తన నిమ్మ తోటలోనే మొద్దు కత్తితో చంపి శరీర భాగాలను వేరు చేసి పక్క పొలంలోని బోరు బావిలో వేశానని, కూలి పనికి వచ్చిన చలంచర్ల బ్రహ్మయ్య పోలీసులకు చెప్పాడు. సోమవారం తహశీల్దార్ సీతామహాలక్ష్మి పంచనామా నిర్వహించారు. ఆమె ఆధ్వర్యంలో గుడ్లూరు సిఐ మంగారావు కందుకూరు సిఐ వెంకటేశ్వర్లు, లింగసముద్రం ఎస్ఐ నారాయణలు బోరుబావిని ప్రొక్లైన్ తో సమాంతరంగా గుంత తీయించారు. 20 అడుగులు ఉన్న కేసింగ్ పైపుకు సమాంతరంగా గుంత తీసి పైప్ను తీయడంతో అందులో ఉన్న నరసింహం శరీర విడిభాగాలను బయటకు తీశారు. కేసింగ్ పైపులో వేసిన విడిభాగాలు కిందికి వెళ్లిపోవడంతో కొన్ని శరీర భాగాలు మాత్రమే బయటికి తీశారు.వాటితో పాటు నరసింహం దుస్తులు కూడా బయటికి తీశారు. ఘటన జరిగిన ప్రదేశంలోనే వైద్యులు శవపంచనామా నిర్వహించారు. అనంతరం మతుని విడిభాగాలను పోలీసులు కుటుంబ సభ్యులకు అందజేశారు.నరసింహంను హత్య చేసిన చలమచర్ల బ్రహ్మయ్య పోలీసుల అదుపులో ఉన్నాడు. ఇంకా లోతైన విచారణ జరిపి హత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.



బోరుబావికి సమాంతరంగా ప్రొక్లెయిన్తో గొయ్యి తవ్వుతున్న దృశ్యం

నరసింహం కుటుంబ సభ్యులకు ఎంఎల్ఎ పరామర్శ

మండలంలోని జంపాలవారిపాలెం గ్రామంలో రెండురోజులు క్రితం తోపూరి నరసింహం హత్యకు గురికాగా,ఆయన కుమారుడు రమేష్ మరియు ఇతర కుటుంబ సభ్యులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఉదయం పరామర్శించారు.హత్యకు సంబంధించి కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు నాగేశ్వరరావు సూచించారు..

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కె. కార్తీక్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరిం చాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దష్ట్యా, సత్వర పరిష్కారానికి కషి చేయాలన్నారు.సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 402 అర్జీలను అధికారులు స్వీకరించినట్లుతెలిపారు. డిఆర్ఓ ఉదయభాస్కర్ , డ్వామా పిడి గంగా భవాని, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డిఎం అండ్హెచ్ఓ డాక్టరు వి. సుజాత వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఎస్పి కార్యాలయంలో..నగరంలోని ఉమేష్ చంద్రా కన్ఫరెన్స్ హాల్ ప్రాంతంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిష్టం) కార్యక్రమంలో 104 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించామని, తాము స్వీకరించిన ఈ పిర్యాదులన్నింటిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన న్యాయం చేస్తామని ఎస్పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వద్ద మీడియాతో మాట్లాడారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన, కావలి డిఎస్పి పి.శ్రీధర్ , ఎస్బి-1 సిఐ వెంకటేశ్వరరావు,ఎస్బి-2 సిఐ శ్రీనివాసరెడ్డి, వెల్ఫేర్ రాజారావు ఉన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులకు సత్వరమే పరిష్క రించాలని కమిషనర్ వై.ఓ నందన్ అన్ని విభాగాల అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులకు సమస్యలను సత్కర్మయ్య పరిష్కరించాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ హిమబిందు, సెక్రటరీ శ్రీలక్ష్మి, మేనేజర్ రాజేశ్వరి ఉన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ కార్తీక్

జెఈఈ అడ్వాన్స్డ్ - 2025 ఫలితాలలో

'ఒవెల్ ' జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ :నెల్లూరు నగరంలోని మాగుంట్ లే అవుట్ వద్దనున్న ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం ప్రకటించిన జెఇఇ అడ్వాన్స్ 2025 ఫలితాలలో జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించినట్లు ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రంగిశెట్టి వేణు వెల్లడించారు. ఎం .వి .ఎస్ .హేమంత్ 890, బి బాలసుబ్రమణ్యం 2164 , ఎం .మోహన ప్రియ 2384, ఆర్ .యశ్వంత్ 2673, వి బాల హర్షత,5111, ఎం .చరణ్ తేజ రెడ్డి 5145, ఎస్ .డి .ఆఫ్సల్ షరీఫ్ 5457, వై .వెంకట చరణ్ తేజ 6333, ఏ. దుర్గా హనుమంత్ ప్రసాద్ 7263, ఈ. కష్ణవంశీ 9476, వంటి ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ పవన్ ఇండియా స్థాయి అధ్యాపకుల బోధన ప్రతి తరగతిలో పరిమితి విద్యార్థులనే ఉంచి వ్యక్తిగత శ్రద్ధను కనపరచడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఓబుల్ విద్యా సంవత్సర సిఇఒ రంగిశెట్టి ప్రమీల, జిఎం. మహదేవ్ , ఈడి . బాలు ,ఏజీఎం .గంగాధర్ ఎగ్జిక్యూటివ్ ఇంచార్జ్ ,ఎం. విద్యా ఐఐటి లెక్చరర్స్ టీం లీడర్స్ పి .సుధీర్, పి. రాము, పి .రఘురాం తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఒవెల్ జూనియర్ కళాశాల యాజమాన్యం

విశ్వ సాయి విద్యార్థుల జయకేతనం

విశ్వసాయి జూనియర్ కళాశాల కి చెందిన విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్ 2025 ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు శ్వ సాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ తెలిపారు.సాయి రూపేష్ జాతీయస్థాయిలో 2298 ర్యాంకు సాధించాడు. కాలేజ్ రెడ్డి జాతి స్థాయిలో 3391, ర్యాంకు, కుష్వంత్ కుమార్ 10708 వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. విద్యార్థుల నిరంతర కషి అధ్యాపకుల పర్యవేక్షణ ఈ విజయాలు కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులను ఆయన అభినందించారు. తాము అవలంభిస్తున్న స్ట్రస్ ఫ్రీ ఎడ్యుకేషన్ 5 స్టెప్ ప్రోగ్రామ్ ద్వారా ఎం వి ని లో నూ మంచి ఫలితాలు సాధిస్తామని విశ్వ సాయి విద్యా సమస్యల వైస్ చైర్మన్ కష్ణమోహన్ తెలిపారు. విశ్వ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకర అధ్యా పకరణ సిబ్బంది పాల్గొన్నారు.

సాయి రూపేష్

యు. కుష్వంత్కుమార్

జి కైలాష్రెడ్డి

'ఆక్స్ఫర్డ్' విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి-కందుకూరు :జేఈఈ అడ్వాన్స్ - 2025 సోమవారం విడుదలైన పరీక్ష ఫలితాలలో జాతీయ స్థాయిలో కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమంగా పి.అశోక్ (1276), షేక్ జబీర్ సుల్తాన్ (2218), ఎ.విష్ణుప్రియ (2274),బి.హర్షిత (5765) లు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉన్నతమైన విలువలతో కూడిన విద్య ను అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఐటి కోచింగ్ ఇస్తూ సీట్లు సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినం దించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్,ఇర్ఫాన్, పొన్నగంటి వెంకటరావు, తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

మినీ ప్రింటింగ్ మిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో పామూరు రోడ్డులోని మౌనిక స్టూడియో, ఫ్లెక్స్ ప్రింటింగ్ 30 వ వార్షికోత్సవంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మౌనిక స్టూడియో పక్కనే ఉన్న శ్రీ కోదండ రామాలయంలో జరిగిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. మౌనిక స్టూడియో లో నూతన మినీ ప్రింటింగ్ మిషన్ ను ఎంఎల్ఎ ప్రారంభించారు, స్టూడియో వారు ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నార్నె రోశయ్య, జనిగర్ల నాగరాజు, ఉన్నం లక్ష్మీనరసింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసులు, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్, విపిజి సుకుమార్ గుప్తా, చక్కా కేశవ, తెలుగు మహిళలు కల్లూరు శైలజ ఉన్నారు.

జనసేనకు రూ.4లక్షలు విరాళం

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఎంఎల్సి నాగబాబు పేర్కొన్నారు. కార్యకర్తల ఇన్సూరెన్స్ కోసం ఐదు కోట్ల నిధులను కేటాయించామని తెలిపారు. టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ పార్టీ నిధికి 1,00,000 రూపాయలు విరాళం చెక్కును ఎంఎల్సి నాగబాబుకి సోమవారం మంగళగిరిలో పార్టీ కార్యాల యంలో అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీలో లేని విధంగా జనసేన పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కషి చేస్తుందన్నారు. పార్టీ . భవిష్యత్తులో మరింత బలపడేందుకు శక్తి వంచన లేకుండా కషి చేస్తామని మల్లికార్జున యాదవ్ అన్నారు. జనసేన కార్యకర్తలందరికీ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు.జనసేన నాయకులు గునుకుల కిషోర్, కాకు మురళి రెడ్డి, పి చంద్రశేఖర్ రెడ్డి, కష్ణారెడ్డి,రవి,ఆఫీస్ ఇంచార్జి జమీర్, గుర్రం కిషోర్, మహేష్ శర్మ,ప్రశాంత్ గౌడ్, రాజేష్,మనోహర్,నందిని, చదలవాడ హరీష్, మధులత, బోనబోయిన ప్రసాద్ ,రామారావు, కారంపూడి కృష్ణారెడ్డి జనసేన నాయకులు వీరమహిళలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి-నగరం :కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని, సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. వాటిని అమలుచేయాలన్నారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికై, తమ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. టిడ్కో గృహాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో నాయకులు షేక్.షానవాజ్, వి.రామరాజు, జిలాని ఖాన్, కె. ఆంజనేయులు, ముక్తియార్, లీలా మోహన్, అజీజ్, సుబ్బరాయుడు, సుభాషిణి, శివమ్, చక్రవర్తి, రవణమ్మ ఉన్నారు.

నెల్లూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : అర్హులైన నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని పట్టణంలో సిపిఐ కార్యాలయం నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన చేపట్టి తహశీల్దార్ లావణ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి. బాలకోటయ్య తదిరతులు మాట్లాడారు. ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కె. మురళి, వై ఆనందమోహన్, నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, సిపిఐ నాయకులు ఉప్పుటూరు మాధవరావు, కోటేశ్వరరావు, చేవూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

'బెజవాడ'కు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వం వారు కందుకూరు సివిల్ కోర్టులలో గవర్నమెంటు తరపున కేసులను వాదించు నిమిత్తం సీనియర్ న్యాయవాది బెజవాడ క్రిష్ణయ్య చౌదరిని అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడరుగా నియమించారు. అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడరుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కందుకూరు న్యాయవాద మిత్రులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.ప్రసాద రెడ్డి, కందుకూరు న్యాయవాదుల సంఘ మాజీ అధ్యక్షులు ఎం.మల్లికార్జునరావు, చిడిపోతు హరికృష్ణ, వి.వి. సుబ్బారావు, మాజీ జనరల్ సెక్రటరీ సంపత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు మురళీ కష్ణ, పి.భాస్కర్ రావు,తదితరులున్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

- ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ముదివర్తి గ్రామంలో 11కెవి విద్యుత్ తీగల తగిలి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి ముదివర్తి గ్రామంలో చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు.. రొయ్యల గుంటలకు పాండిచ్చేరిలోని గోల్డెన్ సీడ్ కంపెనీ నుండి రొయ్యల పిల్లలను తరలించే క్రమంలో ఓ రైతు రొయ్యల గుంటలకు రెండు లారీలు అన్లోడ్ చేసే సమయంలో తమిళనాడు రాష్ట్రం విల్లుపురం జిల్లాకు చెందిన వైద్యనాథన్, మణి వ్యక్తులు మృతి చెందారు. 11 కె.వి. విద్యుత్ స్తంభం వైరు తెగి లారీపై పడడంతో డ్రైవర్ కరెంటు షాక్తో చనిపోగా ఇంకొక డ్రైవర్ అతనిని కాపాడే క్రమంలో కరెంటు షాక్ తగిలి అతనుకూడా చనిపోయాడు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నరేష్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేసి మృతదేహాలను నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-సంగం : సంగం ఎర్ర చెరువు సమీపంలో పోలిశెట్టి కృష్ణయ్య అనే రైతుకు సంబంధించి ఆరు ఎకరాల గడ్డివామి అగ్నికి దగ్ధమైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గమనించిన స్థానికులు వెంటనే ఆత్మకూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. చుట్టుపక్కల ఇళ్లలు ఏమి లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా.. లేక ఎవరైనా తగలబెట్టారా.. అని బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-ఎఎస్పేట : మండలంలోని పెద్దబ్బీపురం గ్రామానికి చెందిన టిడిపి క్రియాశీలక కార్యకర్త చింతగుంట.చంద్రారెడ్డి ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఎస్ఐ సైదులు పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దబ్బీపురం గ్రామానికి చెందిన చింతగుంట కృష్ణారెడ్డి, కృష్ణమ్మ దంపతుల కుమారుడు చంద్రారెడ్డి ఆదివారం సాయంత్రం అల్లంపాటి కృష్ణారెడ్డితో కలిసి, బైక్ మీద ఎఎస్పేటకు వెళ్లి పురుగుల మందుకొని తిరుగు ప్రయాణమయ్యారు. ఈ దశలో మర్రిపాడు మండలంలోని వినాయక సెంటర్ దగ్గర రాజోలు క్రాస్రోడ్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. తలకు తీవ్ర గాయాలవడంతో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బైక్ వెనుక ఉన్న కొండారెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని, తెలిపారు.

మృతి తెలుసుకున్న దేవాదాయ ధర్మదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అదేవిధంగా ఎఎస్పేట మండల అధ్యక్షులు రమేష్ నాయుడు, ఆ గ్రామ సర్పంచ్ మాధవరెడ్డి, టిడిపి నాయకులు పలువురు చంద్రారెడ్డికి సంతాపం తెలిపి, అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ సంఘటనతో ఆ గ్రామంలో కూడా విషాదఛాయలు ఉన్నాయి. మృతుడు చంద్రారెడ్డి బీటెక్ చదివి కొంతకాలం ఉద్యోగం చేసి ప్రస్తుతం వ్యవసాయ పనుల్లో తల్లిదండ్రులకు సహాయం చేస్తున్నారు. అతనికి మూడేళ్ల క్రితం వివాహం అయ్యింది. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు గుండె లవిసేలా రోదించారు.

తల్లిదండ్రులను మరువకండి..

ప్రజాశక్తి-కావలి : సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరువొద్దని ఎంపిడిఒ శ్రీదేవి పేర్కొన్నారు. కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి సహకారంతో ముద్రించిన కరపత్రాలను జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరువ వద్దు.. అనే కరపత్రాలను ఎంపిడిఒ కార్యాలయం లో సోమవారం శ్రీదేవి కరపత్రాలు ఆవిష్కరించారు. మాలకొండా రెడ్డి మాట్లాడు తూ నిర్లక్ష్యానికి గురైన తల్లిదండ్రులు వృద్ధులు లోక్ఆదాలత్ సేవలను వినియోగించు కొని జీవించాలని కోరారు. సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ హంసవేణి, తదితరులు పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు.

నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలి

ప్రజాశక్తి - ఉదయగిరి : ఎంపిడిఒ కార్యాలయ భవన పున నిర్మాణ పనులను గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా నిర్మాణ పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్ డిఇఇ సిహెచ్ మణికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం చేపడుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడుతూ రూ.27లక్షల పంచాయతీ రాజ్ నిధులతో ఈ భవన పున:నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పనులు బెడ్ కాంక్రీట్ స్థాయిలో జరుగుతున్నాయన్నారు. గుత్తేదారులకు నాణ్యతలో అలసత్వం చూపితే చర్యలు తప్పవని నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచనలు చేశారు.

వ్యాధుల నివారణపై అప్రమత్తం

ప్రజాశక్తి - ఉదయగిరి : ప్రజలు కీటక జనిత వ్యాధుల నివారణపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక సిహెచ్సి వైద్యులు ప్రశాంత్, షిప్రా రాహూల్, సింధూర తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక సిహెచ్సి ఆవరణంలో మలేరియా నివారణ మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దోమ కాటు నుంచి ప్రజల జాగ్రత్తలు పాటిస్తూ పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. అనంతరం మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ నౌషద్బాబు కూడా పలు అంశాలను సూచించి దోమల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ముసునూరుకు చెందిన టిడిపి కార్యకర్త ఉప్పు గోపాల్ ఇటీవల ప్రమాదంలో మరణించాడు. కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సూచనలతో టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ప్రమాద బీమా రూ.5 లక్షలను గోపాల్ సతీమణి రమాదేవికి పంపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వచ్చిన లేఖలను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం వల్ల గోపాల్ కుటుంబానికి ప్రమాద బీమా రూ.5లక్షలు రావడం జరిగిందని, ఆ కుటుంబం ఆత్మస్థైర్యంతో నిలబడేందుకు ఈ మొత్తం ఉపయోగపడుతుందని తెలిపారు.

ముగిసిన బాస్కెట్బాల్ కోచింగ్

ప్రజాశక్తి-కావలి : జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో విట్స్ కళాశాల యాజమాన్యం సహకారంతో మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు వేసవి బాస్కెట్ బాల్ శిక్షణా కార్యక్రమం ముగిసింది. ఆదివారం రాత్రి శిక్షణ ముగింపు వేడుకలు కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శిక్షణ కోచ్ జోసెఫ్ సుకుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణకు 70మంది క్రీడాకారులు ఉత్సాహంగా రెండుపూటలా హాజరై శిక్షణ పొందారని తెలిపారు. నైపుణ్యాలు నేర్చుకున్నారని తెలిపారు. వారికీ పౌష్టికాహారం ఉచితంగా అందజేశామని తెలిపారు. వారికీ పోటీలు నిర్వహించామని, విజేతలకు బహుమతులు అందజేశామన్నారు. ఈ శిక్షణ జరుపుకోవడానికి అనుమతి మంజూరు చేసిన కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకాడమిక్ ఇన్ఛార్జి లిఖిత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఇన్ఛార్జి రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ అంతయు వ్యాయామ ఉపాధ్యాయులు పి.భాస్కర్ రావు, ఎన్ వి ఎస్. జగన్నాథంల పర్యవేక్షణలో జరిగిందని జోసెఫ్ సుకుమార్ తెలిపారు. కార్యక్రమంలో 70మంది క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇళ్ల వద్దకే సరుకులు సరఫరా చేయాలి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సరుకులు జూన్ నుండి షాపుల వద్దనే తీసుకోవాలని చెప్పడం ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆర్డిఒ ఎం.వంశీకృష్ణకి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ సరుకులు ఇళ్ల వద్దనే పంపిణీ చేసేందుకు ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆ విధానాన్ని మార్పు చేస్తూ రేషన్ సరుకులు షాపుల వద్దనే తీసుకోవాలని చెబుతుందని ఈ విధానం ప్రజలను ఇబ్బం దులకు గురిచేయడమే అన్నారు. రేషన్ షాపుల నుండి సరుకులు తెచ్చుకుని ఎండకు పేదలు పనులు మానుకొని రేషన్ షాపుకి రావాల్సి ఉందన్నారు. షాపులు వద్ద పడి కాపులు కాయాల్సి ఉందన్నారు. ఎప్పటికో సరుకులు తీసుకొని పోవాల్సి ఉందన్నారు. అంతే కాకుండా సర్వర్లు పనిచేయని సందర్భంలో రెండు రోజులు కూడా పడుతుందన్నారు. ఇది ప్రజలకు చాలా ఇబ్బందికర మన్నారు. ప్రజలకు అనుకూలమైన విధానాలు మార్చి, ఇబ్బందికరమైన విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం ఆశ్చర్యాన్ని కలిగించే విషయమన్నారు. గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన రేషన్ సరుకుల్లో అవినీతి జరిగింది కాబట్టి, నిర్మూలించేందుకు ఈ విధానం తీసుకొచ్చామని ప్రభుత్వం చెబుతున్నారని. అవినీతి జరగకుండా అరికట్టేందుకు అనేక మార్గాలు ఉన్నాయన్నారు. అవి చేయకుండా అవినీతి నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకుండా ఆ సాకు చూపి ప్రజలను ఇబ్బందులు పెట్టడం మంచి పద్ధతి కాదని అలాగే ఎం.డి.యు. వాహనాలను పునరుద్ధరించాలన్నారు. ముఖ్యమంత్రి పునరాలోచించాలని గతంలో లాగానే సరుకులను ఇళ్ల దగ్గర సరఫరా చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. అలా జరగని ఎడల ప్రజలను సమీకరించి ఆందోళన కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి.తిరుపాలు, పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, నాయకులు బి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

బిఆర్ నాయుడుకు ఆహ్వానం

ప్రజాశక్తి-ఉదయగిరి : తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడును ఎంఎల్ఎ కాకర్ల సురేష్, వెంగమాంబ ఆలయ ధర్మకర్త వచ్చవ వెంకటేశ్వర్లు నాయుడు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ 15వ తేదీ నుండి జరిగే వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించామన్నారు. ఆహ్వానం మేరకు 18న అమ్మవారిని దర్శించుకుంటానని చైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారని అలాగే వెంగ మాంబ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరామన్నారు. అమ్మవారి ఆలయానికి అన్నివిధాల సహకరిస్తానని బి.ఆర్ నాయుడు తెలపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముందుగా హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన ఓ ఈ కార్యక్రమంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మల్లంపాటి గురవయ్య నాయుడు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు సూచనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు 2025వ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రయివేటు కళాశాలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు ఆధ్వర్యంలో సోమవారం వ్యాన్ డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంవీఐ రాములు మాట్లాడుతూ పిల్లల బస్సు భద్రత, డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు, పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానిక, భద్రతను గూర్చి సూచనలు తెలియజేశారు. భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రాష్ డ్రైవింగ్, అధికవేగం అత్యంత ప్రమాదకరమన్నారు. వాహనదారులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ను ధరించడం దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేశారు. 18యేళ్ల లోపు పిల్లలకు వాహనాలివ్వ కూడదని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే రోడ్డు ప్రమాద మరణాలు దేశంలోనే ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వ్యాన్ డ్రైవర్లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ వ్యర్థాల రవాణాను అరికట్టండి..

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

ఆత్మకూరు నియోజక వర్గంలో చికెన్ వ్యర్థాల అక్రమ రవాణాను అరికట్టాలని జనసేన ఆత్మకూరు నియోజకవర్గ ఇన్ఛార్జి నలిశెట్టి శ్రీధర్ జన సైనికులతో కలిసి సోమవారం ఆత్మకూరు ఆర్డిఒ బి.పావనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులలో చేపల పెంపకాలు జరుగుతున్నాయని, చేపల మేత కోసం కర్ణాటక, తమిళనాడు నుండి చికెన్ వేస్ట్ అక్రమ రవాణా నియోజక వర్గంలో నిత్యకృత్యమైందన్నారు. ఈ చెరువుల్లో కొన్నింటిలో పెంచే రూప్ చంద్, ఫంగస్ చేపలు చికెన్ వేస్ట్ను కూడా తిని తట్టుకోగల శక్తి గలవన్నారు. ఇవి ప్రజల ఆరోగ్యానికి ఎంతో హానికరమైనవని, 2016వ సంవత్సరంలో వచ్చిన జిఒ నెంబర్ 56 అనుసరించి చేపల మేతకు చికెన్ వేస్ట్ను వాడకం నిషేధించబడిందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న చికెన్ వేస్ట్ అక్రమ రవాణా మాఫియా అరికట్టాలని కోరుతున్నామన్నారు. ఆయన వెంట జనసేన నాయకులు ఉన్నారు.

నిరంతరం ప్రజాసేవలోనే ఉన్నా..

- కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రజల కష్టాలను తొలగించడానికి నిరంతరం ప్రజాసేవలోనే ఉన్నానని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కావలి ఎంఎల్ఎగా భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించి, జూన్ 4వ తేదీకి ఏడాది పూర్తవుతుందని తెలిపారు. గతంలోని విధ్వంసాల నుండి అభివృద్ధి వైపుకు పయనిస్తున్నామని, ఈ సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంవత్సర కాలంలోనే ఎంతో అభివృద్ధి సాధించామని తెలిపారు. ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై, అలాగే గత ఐదు సంవత్సరాల కాలంలో కావలి మున్సిపాలిటీకి జరిగిన విధ్వంసం మీద జూన్ 3వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటలకు దొడ్ల మనోహర్ రెడ్డి కళ్యాణ మండపం నందు ప్రెసెంటేషన్ ఇస్తున్నామని తెలిపారు. పుర ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, మీడియా వారిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వాస్తవాలను ప్రజలందరికీ తెలియజేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధి అంటే జవాబుదారీతనం అని, మీరు వేసిన ఓటుకి ఫలితంగా ఈ ప్రాంత అభివృద్ధికి నేను కృషి చేయాలని, అందుకే గతంలో ఏం జరిగింది ఇప్పుడు ఏం జరుగుతుంది? అనేది ప్రజల ముంగిట పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గం మనదని, ఈ నియోజకవర్గాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే కాబట్టి, అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. సుహృద్భావ వాతావరణంలో మనందరం మన భవిష్యత్తుకు ప్రణాళికలు నిర్ణయిం చుకుందామన్నారు.

'దగదర్తి'లో విఆర్ఒలు లేక ఇక్కట్లు..

ప్రజాశక్తి-దగదర్తి : దగదర్తి మండలంలో విఆర్ఒల కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో విఆర్ఒకు రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పగిస్తుండడంతో ఏరోజు ఎక్కడ ఉంటారో తెలియక ప్రజలు గ్రామాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుతం రీసర్వే సమస్యలు పరిష్కరించడం, ఇతర సర్వే సంబంధిత పనులు, వివిధ భూ రికార్డులు సరిచేయడం, ఇతర ధృవీకరణ పత్రాల కోసం విఆర్ఒలు కీలకం కావడం, వాళ్ళు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల పరిధిలో మొత్తం 22 రెవెన్యూ గ్రామలు ఉండగా విఆర్ఒలు మాత్రం 8మంది మాత్రమే ఉన్నారు. ఒక్కో విఆర్ఒకు మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో ఏఒక్క గ్రామానికి పూర్తిగా న్యాయం చేయలేకపోతున్నారు. దాంతో పాటు ఆర్డిఒ కార్యాలయంలో, కలెక్టరేట్లో సమావేశాలకు, రేషన్షాపుల్లో నిత్యావసర సరుకుల పంపిణీ బాధ్యతలు అంటూ విఆర్ఒలు అటూఇటూ తిరుగుతుండటంతో కీలకమైన రెవెన్యూ పనులు స్తంభించి పోతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి విఆర్ఒల కొరత సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

4న 'వెన్నుపోటు దినం'

ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 4వ తేదీన వైసిపి ఆధ్వర్యంలో 'వెన్నుపోటు దినం'గా నిరసన తెలియజేస్తామని మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం అయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అనేక హామీలు, సూపర్ సిక్స్లు, ఏవేవో వాగ్దానాలు చేసి, ప్రజలను మోసగించి, కూటమి పేరుతో అధికారంలోకి వచ్చి, హామీలు నెరవేర్చకుండా ఒట్టి మాటలు చెబుతున్నాడని, అదేమంటే ఆర్థిక పరిస్థితి బాగులేదనో వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేసిందనో మాయ మాటలు చెబుతున్నాడని విమర్శించారు. ఆయన అధికారంలోకి వచ్చి, ఒక సంవత్సరం అవుతున్న సందర్భంగా 'వెన్నుపోటు దినం'గా నిరసన దినంగా జరపాలన్నారు. ప్రతిఒక్క పార్టీ కార్యకర్త, నాయకుడు, బయటకు వచ్చి, నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, షాహుల్ హమీద్, సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి, కనపర్తి రాజశేఖర్, జంపాని రాఘవులు, చెన్ను ప్రసాద్ రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, నాగేశ్వరమ్మ, వెంగళశెట్టి కళ్యాణి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి నేతలు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నిలువునా మోసం చేయడంపై 4వ తేదీన నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి యూత్ కన్వీనర్ మహేష్నాయుడు సోమవారం ప్రకటనలో కోరారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పేర్కొన్నారు. సోమవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల శ్రీను, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, సర్పంచ్ లు, రాయి వినోద్ యాదవ్, బండ్ల సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు పత్రి అంకులయ్య, రమణయ్య, మల్లారెడ్డి, తోటపల్లి సాగర్, పాపయ్య, కళ్యాణ్, సాల్మన్ రాజ్, కిరణ్, సురేష్, శేఖర్యాదవ్, తోటపల్లి మురళి, మైనార్టీ నాయకులు నాయబ్ రసూల్, యువత నాయకులు వరుణ్, వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి-కావలి : కావలి సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగ అర్హులైన పేదలందరికి ఇంటి స్థలం ఇవ్వాలని, సూపర్ సిక్స్ పథకాలు అమలుచేయాలని, ప్రభుత్వం చెప్పిన వాగ్దానం నిలుపుకొవాలని సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో కావలి తహశీల్దారు పి.శ్రావణ్ కుమార్కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, నగర ప్రాంతంలో రెండు సెంట్లు, ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు ఇస్తామని చెప్పటం జరిగిందన్నారు. ఇసుక, ఇనుము, సిమెంట్, ధరలు పెరగటం వలన ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం కేబినెట్లో ఇంటి స్థలాల పంపిణి చేయడానికి అంగీకారం తెలిపిందన్నారు. సంపద సృష్టించి అ సంపద ప్రజలకు పంచుతామని, ప్రజలకు చంద్రబాబు నాయుడు వాగ్దానం ఇవ్వటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా, చెప్పిన వాగ్దానం అమలు చేయకపోవటం దారుణమన్నారు. 'తల్లికి వందనం' ప్రతి మహిళకు నెలకు రూ.1500, ప్రతిమహిళలకు ఉచిత బస్సు సర్వీస్, ఇంతవరకు అమలు కాలేదన్నారు. రైతు సుఖీభవ కింద రూ.20వేలు ఇస్తామన్నారు. కానీ ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. అర్హులైన ఇల్లు లేని పేదలందరికీ గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, నగర ప్రాంతంలో రెండు సెంట్లు, ఇంటి స్టలం కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దనం అమలుచేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు, పి.నరసింహారావు, పి.బోసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టె విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : 50 శాతం సబ్సిడీతో పచ్చి రొట్టె విత్తనాల కోసం రైతులు రైతు సేవ కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని గుడినెరవ రైతుసేవా కేంద్రంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు మండల రైతులకు 50శాతం రాయితీలో పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. జిలుగులు ఒక కేజీ రూ.123 పూర్తి ఖరీదు కాక రైతుకి రూ.61.50 పైసలకు ఇస్తామన్నారు. పిల్లి పెసర రూ.180 ఉండగా సబ్సిడీలో రైతులకు రూ.90లకే అందిస్తున్నామని తెలిపారు. ఈ పచ్చి రొట్టె విత్తనాలు కావాల్సిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ శాఖలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకొని నగదు చెల్లించి వెంటనే రైతులు విత్తనాలను పొందాలన్నారు. కార్యక్రమంలో రైతుసేవా కేంద్రంసిబ్బంది పాల్గొన్నారు.

'వికసిత్ కృషి సంకల్ప అభియాన్'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలం లోని కరటంపాడు, చెర్లో ఎడవల్లి గ్రామాలలో సోమవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ వరి పరిశోధనా సమస్త ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డివికె నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్కు ముందుగా రైతులకు అన్నిరకాల రాష్ట్ర పరిజ్ఞానాన్ని అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. విచక్షణ రహితంగా ఎరువులు ఆడకుండా భూసార పరీక్ష ఫలితాలకు అనుగుణంగా పంటలకు ఎరువులను అందించాలని. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్కు అనువైన వరి, రకాలు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్ నాయక్ మాట్లాడుతూ రైతులకు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, వరిలో సస్యరక్షణ గురించి, రైతుల సందేహాలను తీర్చారు. కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్ కుమార్ రెడ్డి, డిఆర్సి వ్యవసాయ అధికారి గీతా కుమారి, ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కె. కిషోర్ బాబు, విఎఎలు షేక్ ఎస్థాని, ప్రత్యూష, కరటంపాడు మరియు చెర్లో ఎడవల్లి, రైతులు పాల్గొన్నారు.

'ఆంధ్ర కిచెన్స్' ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : ముసునూరు టోల్ గేట్ సమీపంలో నూతన యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఆంధ్ర కిచెన్స్" హోటల్ ను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. హోటల్కు విచ్చేసిన ఎంఎల్ఎను హోటల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. వ్యాపారం దినదినాభి వృద్ధి చెందాలని, నాణ్యతతో కూడిన ఆహారం ఆహార ప్రియులకు అందించాలని ఎంఎల్ఎ కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal District Judge : Nellore

I.A.No. 196 / 2025

A.S.No. /2025

Dagada Devi Sankara Prasad Reddy - Petitioner / Appellant

Vs

Thatavarthi Maheswar - Respondent / Respondent

Notice to Respondent

Thatavarthi Maheswar, S/o **Ramaiah,** Rajupalem Village and Post, Kaligiri Mandal, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు/అప్పీలెంటు మీ మీద పై వారికోర్టులో అప్పీల్ దాఖలు చేయుటలో ఆలస్యము జరిగినది. ఆలస్యమును మన్నించమని ఐ.ఎ.నెం. 196/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లో మీకు నోటీసు నిమిత్తం **తే16-6-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

నేలపాటి నాగ శ్రీనివాస్
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు న్యాయవాది,
నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 221 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-2, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Makam Ravi Kumar** and Others ... Opponents.

Notice

To,
Opp-2. Mr. **Bhuvathula Venkata Ratnam,** S/o **Satya Narayana Sarma,** Occ: Asst. Technical Officer O/o. Executive Engineer SSLC & SB Division - No. 2 Nellore. R/o D.No.26-2-2611, 5th Street, Mahatma Gandhi Nagar, A.K.Nagar, Nellore City-524004, SPSR Nellore District.
Opp-3. Mr. **Singari Srinivasa Rao,** S/o **Ranga Swamy,** Occ: J.A.O. A.P.P.D.C. A.P. Genco, Vijayawada. R/o D.No.27-3-201, 2nd Line, Near : Maseed Centre, Balaji Nagar, Nellore City, Nellore District.
Opp-4. Mr. **Thandra Mahesh,** S/o **Narasimha Rao,** Occ: Watch Men, O/o. Joint Director of Agriculture, Nellore. R/o Lala Thota, Wakers Road, Mulapeta - 524003, Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే20-06-2025ది**కి వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు,
కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్,
పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు,
నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 31 of 2024

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-2, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Kattubadi Shekun** and 5 Others ... Opponents.

Notice

To,
Opp-1. Mrs. **Kattubadi Shekun,** W/o **P. Ravi,** Occ: Private Employee. R/o D.No.2/7/12/18, Church Road, Lakshmi Nagar, Kovur-524137, SPSR Nellore District.
Opp-2. Mrs. **Songa Madhusudhana Rao,** S/o **S. Jaya Ramaiah,** Occ: Business. R/o D.No.25/3/542, 10th Street, Lakeview Colony, Podalakur Road, Nellore City-524004, SPSR Nellore District.
Opp-3. Mrs. **Sarvepally Suresh Babu,** S/o **S.Chinna Bujjaiah,** Occ: Police Constable, Venkatagiri Police Station, P.C.No.667, R/o D.No. 2/9/159, Koneti Kayyalu, Kovur Mandal - 524137, Nellore District.
Opp-6. Mrs. **Palepu Ravi,** S/o **Anandarao,** Occ: Private Employee, R/o D.No. 2/7/12/18, Church Road, Lakshmi Nagar, Kovur -524137, Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే20-06-2025ది**కి వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు,
కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్,
పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు,
నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

డాక్యుమెంట్లు పోయినవి

మెంటా హరి వెంకటేశ్వర రావు, తండ్రి **పాండు రంగయ్య,** డోర్ నెం.3-1-231, నవాబుపేట, నెల్లూరు. **తేది: 15-05-2025** న నా ఒరిజినల్ రిజిష్టరు **డాక్యుమెంట్లు నెంబర్లు 5015/1998, 5019/1998** మరియు **5021/1998** నా స్నేహితుడి ఇల్లు చైతన్య నగర్ నుండి వేదాయపాళెం సెంటర్ జెరాక్స్ కొరకు మోటారు బైకులో తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో జారిపడిపోయినవి. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

మెంటా హరి వెంకటేశ్వర రావు,
తండ్రి **పాండు రంగయ్య,**
డోర్ నెం.3-1-231, నవాబుపేట, నెల్లూరు.
సెల్: **98491 01191**

డాక్యుమెంటు పోయినవి

మావిళ్ళ రమేష్, తండ్రి **రమణయ్య,** డోర్ నెం. 1/245, గండవరం గ్రామం, కొడవలూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. **తేది: 20-05-2025** న నా ఒరిజినల్ రిజిష్టరు లింకు **డాక్యుమెంటు నెంబరు 2475/1987** పెద్ద హాస్పిటల్ నుండి పొదలకూరు రోడ్డులో జెరాక్స్ కొరకు మోటారు బైకులో తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో జారిపడిపోయినవి. ఈ ఒరిజినల్ రిజిష్టరు లింకు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

మావిళ్ళ రమేష్, తండ్రి **రమణయ్య**
డోర్ నెం. 1/245, గండవరం గ్రామం, కొడవలూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: **83092 15529**

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 219 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Byna Kameswara Rao** and Others ... Opponents.

Notice

To,
Opp-7. Mrs. **Chitteti Madhusudhana Rao,** S/o Late **Veeraiah,** Occ: Conductor in apsrtc Nellore-2, Depot. Staff No.506321. R/o D.No. 0/1, Opp.Bc hostel, Vidavaluru Village and Mandal, Nellore Dist-524317.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే20-06-2025ది**కి వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు,
కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్,
పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు,
నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 216 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-2, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Tippireddy Suman Babu** and Others ... Opponents.

Notice

To,
Opp-1. Mrs. **Tippi Reddy Suman Babu,** S/o **T.Parandham,** Occ: Business in Sri rudra Aqua Traders, R/o F.No.404, Pride Residency, 5th Line, Ramji Nagar, Nellore-524002.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే20-06-2025ది**కి వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు,
కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్,
పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు,
నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 194 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-2, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Shaik Ahamed Basha** and 3 Others ... Opponents.

Notice

To,
Opp-4. Mrs. **Narahari Prabhakara Rao,** S/o **Prakash Rao,** Occ: Multi Tasking Staff, R/o Chennai, R/o Koneti Kayyalu, 1st Line, Kovuru, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే20-06-2025ది**కి వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు,
కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్,
పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు,
నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 197 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Kavali, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Kanta Mahesh** and 2 Others ... Opponents.

Notice

To,
Opp-3. Mr. **Sugasi Meghana Priya Darsini,** D/o **Subramanayam,** Occ: House wife. R/o L.I.G. -2, D.No.25-8-59, Nippo Back Side, Housing Board Colony, Nellore City. Nellore District-524004.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే20-06-2025ది**కి వాయి వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు,
కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్,
పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు,
నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు

గ్రామాలు పూర్తిస్థాయిలో స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు సహకరించాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తా చెదారాలను కాలువల్లోనూ, ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను, చెత్త కోసం వచ్చే గ్రీన్ అంబాసిడర్ల దగ్గర ఇవ్వాలన్నారు. అదేవిధంగా పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-కోవూరు

తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే గ్రీవెన్స్ డే అర్జీల పరిష్కారం పట్ల సంబంధిత శాఖ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమ వారం గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజల నుంచి 3 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రీవెన్స్లో వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవా లన్నారు. అదేవిధంగా మండలం లోని అన్ని చౌక డిపోల్లో జూన్ 15వ తేది వరకు రేషన్ పంపిణీ నిరాటంకంగా కొనసాగు తుందన్నారు. ఉదయం వేళల్లో 8 నుంచి 12 వరకు.. సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు ఈ రేషన్ పంపిణీ జరుగుతుందని, కార్డుదారులు వారికి ఏ సమయంలో అనుకూలంగా ఉంటుందో ఆ సమయంలో వచ్చి తీసుకోవచ్చన్నారు..

పేద విద్యార్థికి విపిఆర్ చేయూత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

చదువుల్లో భాగారాణిస్తూ, తండ్రిని కోల్పోయిన నిరుపేద విద్యార్థికి విపిఆర్ పౌండేషన్ చేయూత అందించింది, నగర శివార్లలోని కనుపర్తిపాడు సమీపంలోని ఇందిరమ్మ కాలానికి చెందిన పి. గాయత్రి విపిఆర్ విద్యా సంస్థలో 10వ తరగతిలో 587 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. తండ్రి కృష్ణారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పై చదువులు చదివించాలన్నా వేలకు వేలు ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమత తల్లికి లేదు.

10 వ తరగతి వరకు ఉచిత విద్య అందించిన విపిఆర్ ఫౌండేషన్ ద్వారానే ఇంటర్మీడియట్ చదువుకు ఆర్థిక సహాయం ఆశించి తన కుమార్తెను చేయూత ఇవ్వాలని తల్లి ఝాన్సీ తన దయనీయ పరిస్థితిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలిసి తెలిపింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హరనాథ్ పురం నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకుంటానన్న విద్యార్థిని గాయత్రికి ఫీజు ఖర్చులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సోమవారం రూ 50 వేల చెక్కు అందించారు. 10 తరగతి వరకు ఉచితంగా చదివించిన విపిఆర్ ఫౌండేషన్ పై చదువులకు కూడా ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన కుమార్తె చదువులకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి విద్యార్థిని గాయత్రి ఆమె తల్లి ఝాన్సీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదకరంగా హోర్డింగులు..

అవస్థల్లో వాహనదారులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

వ్యాపారుల నిర్లక్ష్యధోరణికి అధికారుల ఉదాసీనత తోడవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. వ్యాపార సముదాయాలు, దుకాణాల యాజమాన్యాలు తమ దుకాణాల గుర్తింపునకై బోర్డులు ఏర్పాటు చేయడం సహజం. కొందరు వ్యాపారుల అత్యుత్సాహం కారణంగా ఈ బోర్డులను రోడ్డు మార్జిన్ కు ఆనుకొని ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం, ముంబై జాతీయ రహదారిపై టోల్ ప్లాజా సమీపంలో పలువురు వ్యాపారులు రోడ్డు ఇరువైపులా రోడ్డుకు ఆనుకుని పోటాపోటీగా బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ రహదారిపై ప్రయాణించే వాహన చోదకులు ఏమాత్రమూ ఏమరపాటుగా ఉన్న ఈ బోర్డులకి తగిలి ప్రమాదాలకు గురవుతున్నారు. మరోవైపు నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాగులపాడు సెంటర్ నుండి రేబాల సెంటర్ వరకు రోడ్లకు ఆనుకొని ఇరువైపులా పూల దుకాణాలు ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం. నగర పంచాయతీ కమిషనర్, పోలీస్ అధికారులు రోడ్లకు ఇరువైపులా ఉన్న బోర్డులను, దుకాణాలను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

'వెన్నుపోటు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కోవూరు

ఎన్నికల ముందు అలవిగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఏడాదిలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు తీవ్రస్థాయిలో వెన్నుపోటు పొడిచిందని టీడీపీ మోసపూరిత హామీలను ఎండగడుతూ జూన్ 4న నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి సూచనలతో సోమవారం కోవూరులోని వైసీపీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేయడం, వేలకోట్లు అప్పులు తెచ్చి ఒక్క సంక్షేమం కార్యక్రమం కూడా అమలు చేయలేదన్నారు. కేవలం అలవిగాని హామీలు ఇచ్చి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ దగాకోరు పాలనతో రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు అధోగతి పాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు అదరగొట్టి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు రెండు ప్రభుత్వాలను పరిశీలించి గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఏవిధంగా హామీలు అమలు చేశారో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే జూన్ 4న కోవూరులో స్థానిక బజార్ సెంటర్ నుంచి ఆర్అండ్ బీ అతిథి గృహం వరకు జూన్ 4న ఉదయం 10 గంటలకు వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని చేపడుతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు శివుని నరసింహులు రెడ్డి, వైసీపీ సీనియర్ నేతలు వెంకటరమణారెడ్డి, బాల శంకర్రెడ్డి, జుబేర్ బాషా, వైసీపీ లీగల్ సెల్ న్యాయవాదులు బి, చెంచురెడ్డి, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, కార్యాలయ ఇన్చార్జి కవరగిరి ప్రసాద్, నేతలు ఉన్నారు.

వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య

ఇంటి గోడపై కంపెనీపేరు రాసిన దృశ్యం

ప్రజాశక్తి-కలిగిరి

ఫైవ్ స్టార్ హౌసింగ్ లోన్ ఫైనాన్స్ సంస్థ వేధింపులు తట్టుకోలేక కొమరం రత్తయ్య ఆత్మహత్య చేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరం. కలిగిరి మండలం, బొట్టువారిపాలెం గ్రామంలో జరిగిన ఈ ఘటన, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఫైనాన్స్ సంస్థల ఒత్తిడి ఏ విధంగా ప్రాణాంతకంగా మారుతుందో తెలియజేస్తుంది. ఘటన వివరాలుకొమరం రత్తయ్య, కొమరం మాధురి దంపతులకు ఒక కొడుకు, ఒక కుమార్తె ఉన్నారు. అవసరాల నిమిత్తం వారు ఫైవ్ స్టార్ హౌసింగ్ నుండి లోన్ తీసుకున్నారు. గత రెండు నెలలుగా

ఆర్థిక ఇబ్బందుల కారణంగా వాయిదా కట్టలేకపోవడంతో ఫైనాన్స్ నిర్వాహకులు వారి ఇంటి గోడలపై నలుపు రంగుతో లోన్ ఉందని రాసి అవమానపరిచారు. ఈ చర్యతో రత్నం తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.అయినప్పటికీ, రత్తయ్య మరో మహిళ నుండి 6,000 అప్పుగా తీసుకొని ఫైనాన్స్ సంస్థకు చెల్లించారు. కానీ, ఫైనాన్స్ నిర్వాహకులు పూర్తి బకాయి కట్టాలని వేధించడం మానలేదు. ఈ వేధింపులు, అప్పుల బాధ తాళలేక రత్తయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.వారి కుటుంబం దిక్కులేని పరిస్థితిలో పడింది. ఆయన భార్య మాధురి మతిస్థిమితం కోల్పోవడంతో, ఇద్దరు పిల్లలతో ఆ కుటుంబం పూర్తి ఆర్థిక కష్టాల్లో చిక్కుకుంది. ఫైనాన్స్ సంస్థల అమానవీయ వేధింపులు ఒక నిండు ప్రాణాన్ని బలిగొని, ఒక కుటుంబాన్ని రోడ్డున పడేశాయి.

తీసుకోవాల్సిన చర్యలు

ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. రుణ వసూళ్ల విషయంలో మానవత్వంతో వ్యవహరించేలా, వేధింపులకు పాల్పడకుండా ఉండేలా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. అప్పుల బాధతో ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడకుండా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు తగిన సహాయక చర్యలు చేపట్టాలి.ఈ ఘటనపై పోలీసు విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నాం. కొమరం రత్తయ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలి.

తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాధితులతో కలిసి తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు.స్థానిక మండలంలోని వడ్డీ పాలెం గ్రామంలో కాగుళ్ల బుజ్జమ్మ అనే మహిళ ఇంటి స్థలాన్ని ఆక్రమణదారులు ఆక్రమించగా ఈ మేరకు బాధితురాలతో కలిసి ఆయన సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాగోళ్ళ బుజ్జమ్మకు ఇంటి స్థలం ఇవ్వగా ఆమె ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకునే క్రమంలో బేస్ మట్టం వరకు పనులు జరిగాయి. అనంతరం ఆమెకు ఆరోగ్యం సహకరించక పక్షవాతం వచ్చింది ఆర్థిక పరిస్థితి అనుకూలించక ఇంటి నిర్మాణ పనులు అంతటితో ఆగిపోయాయి. ఈ క్రమంలో ఇదే అదునుగా చూసిన ఆక్రమణదారులు ఆ ఇంటి స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా స్థలం యజమానురాలిపై దౌర్జన్యానికి దిగారు.ఇంతటితో అక్రమణా దారుడు ఆగకుండా పదేపదే ఆమె స్థలాన్ని అడుగుతూ ఉందని స్థల యజమానురాలు పైనే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. బాధితురాలు ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ అసోసియేషన్ వారికి తెలుపగా విషయం తెలుసుకున్న ఆయన తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లకు బాధితురాలితో కలిసి వినతి పత్రం అందజేసి స్థల వివాదంపై ఆయనకు వివరించారు. వినతి పత్రాలు స్వీకరించిన తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు వెంటనే వివరాలను తెలుసుకొని ఆమెకు న్యాయం జరిగేలా చూస్తానని వారికి భరోసా ఇచ్చారు.

పొలం వద్ద ఘర్షణ..

-మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పొలం వద్ద జరిగిన ఘర్షణలో ఓ మహిళ తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చోటుచేసుకొంది. బాధి తురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలి లా వున్నాయి. తోటపల్లిగూడూరు మం డలం, నరుకూరు దళితవాడకు చెందిన నివాసం మష్టిగుంట నాగమణి అనే మహిళపై, ఆదే గ్రామానికి చెందిన సాదేపల్లి సునీత అనే మహిళ, మరి కొందరు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నాగమణికి తల పగిలి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన నాగమణిని చికిత్స నిమిత్తం కుటుంబ స భ్యులు నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నాగమణితో కలసి మరో 9 మంది మహిళలు, కొందరు పురుషులు సాదేపల్లి వేణు అనే రైతు పొలంలో కూలి ప నులకు వెళ్లారు. పొలం వద్ద సాదేపల్లి గోపి, వేణులకు మధ్య వివాదం జరిగింది. ఈ వివాదం కాస్త ఘర్షణకు దారితీసింది. ఈ నేపథ్యంలో అడ్డుపోయిన నాగమణిపై సాదేపల్లి సునీత, ఆమె తమ్ముడు సూరి ప్రసాద్, సాదేప ల్లి గోపి దాడి చేశారు. దాంతో తలపగిలి తీవ్రంగా గాయ పడిన ముష్టి గుంట నాగమణిని హుటాహుటిన నెల్లూ రు పెద్దాసుపత్రికి తరలించారు. పస్తుతం నాగమణి ఆరోగ్యం విషమం గా ఉందని తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు ద ర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి యోగాంధ్ర శిక్షణ

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని అన్ని సచివాలయాల్లో మంగళవారం నుంచి యోగాపై అవగాహన, శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఆయా సచి వాలయాల పరిధిలో ఉన్న ప్రజలు ఈ శిక్షణలో పాల్గొని అవగాహన పెంచుకోవాలని ఎంపీడీఓ శ్రీహరి౦డ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాపై ప్రత్యేకమైన దృష్టి సారించిన నేపథ్యంలో యోగాంధ్రలో రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఒక్కరూ వారి వారి సచివాలయాల పరిధిలో యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొని యోగాపై అవగాహన చేసుకోవాలన్నారు. అదే విధంగా సచివాలయ ఉద్యోగులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.